## క్లుప్తంగా

### ఎన్నికలు సజావుగా జరిగేలా చూస్తాం: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

దర్శి: రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పటిష్టంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. నోడల్ అధికారులు జారీ చేసిన ఎన్నికల మార్గదర్శకాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని ఎన్నికల నియమావళిని అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సమయం నుంచి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పక్షపాత ధోరణి అవలంబించకుండా నియమావళి ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రలోభాలకు గురి చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో డీఎస్పీ అశోక్‌వర్ధన్, ఆర్‌ఓ లోకేశ్వరరావు, తహసీల్దార్ సుజాత, అధికారులు పాల్గొన్నారు.

### రంజాన్ పవిత్ర మాసం

- ప్రత్యేక దువాలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా



ప్రత్యేక దువాలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు, షంషేర్ ఆలీబేగ్, ఇస్మాయిల్ తదితరులు

మార్కాపురం: పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ నియమనిష్టలతో ఉపవాసం ఉండటం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం రాత్రి పెద్ద మసీదులో రంజాన్ ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా ప్రత్యేక దువాలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్ బాషా, పీఎల్‌పీ యాదవ్, షాదీఖానా కమిటీ చైర్మన్ ఇస్మాయిల్, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, ఆసిఫ్‌ఖాన్, నజీర్ అహ్మద్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్పాహారం స్వీకరించారు.

### వైఎస్సార్ ఆశయాలు కొనసాగిస్తున్న జగన్



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను మరవలేనివని, వాటిని కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరం అండగా ఉండాలని నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలోని ముటుకులలో ఇటీవల వైఎస్సార్ విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. తాటిపర్తి వైఎస్సార్ విగ్రహాన్ని అందజేయగా గ్రామస్తులు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని గురువారం చంద్రశేఖర్ ప్రారంభించారు. తొలుత తెల్లగట్ల గ్రామం నుంచి యూత్ సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండాను ఏగుర వేయాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటూ తప్పని సరిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. గ్రామస్తులు చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ముటుకుల సర్పంచ్ దీవెనయ్య, శతకోడు సర్పంచ్ యోహన్, సచివాలయ మండల కన్వీనర్ డి. వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రాములు, పీఏసీఎస్ డైరెక్టరలు రఘు, సాంబయ్య, బ్రహ్మయ్య, కోటేశ్వరరావు, జక్కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### గోశాలకు పశుగ్రాసం పంపిణీ

దొనకొండ: స్థానిక అడ్డరోడ్డులోని విరాట్‌నగర్‌లో భైరవానంద స్వామి గోశాల ఏర్పాటు చేశారు. గోవులకు పశు గ్రాసం కోసం మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డికి తెలియజేయగా ఆయన దర్శి మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుంచి లారీ పశుగ్రాసం కొనుగోలుకు రూ.50 వేలు ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి భైరవానంద స్వామికి గురువారం అందజేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నర్సిరెడ్డి, రామగిరి హుస్సేన్ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



పొదిలి, కొనకనమిట్ల మండలాల లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు



థ్యాంక్యూ సీఎం సార్.. అంటూ ప్లకార్డులు చూపుతున్న మహిళలు

- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని వినతి
- పొదిలిలో 'వైఎస్సార్ చేయూత' లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పొదిలి రూరల్: పేద, బడుగు, బలహీన వర్గాల మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ మార్కాపురం సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. గురువారం పొదిలి మంజునాథ కళ్యాణ మండలంలో పొదిలి, కొనకనమిట్ల మండలాల వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాంబాబుకు అధికారులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు చేయూత పథకం కింద ఏటా రూ.18,750 చొప్పున మొత్తం నాలుగు విడతల్లో రూ.75 వేలు అందించిందన్నారు. «చేయూత» డబ్బుతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవడం సంతోషకరమన్నారు. పొదిలి మండలంలో నాలుగో విడత వైఎస్సార్ చేయూత పథకం కింద 2,656 మంది లబ్ధిదారులకు రూ.18,21,93,750 , కొనకనమిట్ల మండలంలో 2చ234 మంది లబ్ధిదారులకు రూ.15,04,50,000 అందించినట్లు వివరించారు. సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ కేపీ సిబ్బంది, మహిళలు కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

**ప్రభుత్వం చేసిన మేలును గుర్తుంచుకోండి**

ప్రభుత్వం చేసిన మేలు మరచిపోవద్దని, రానున్న ఎన్నికల్లో మార్కాపురం అభ్యర్థిపైన తనను, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ గౌసియా బేగం, ఏపీఎంలు మాణిక్యరావు, గోపాల్ రెడ్డి, కొనకనమిట్ల ఎంపీపీ మురళీకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ ,అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, పొదిలి, కొనకనమిట్ల మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు డి శ్రీనివాసరెడ్డి, మోరా శంకర్‌రెడ్డి, నూర్జహాన్‌బేగం, కొనకనమిట్ల జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి,మాజీ ఎంపిపి కె నరసింహరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, మెట్టు వెంకటరెడ్డి, వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, గూడూరి వినోద్, పులిగొర్ల శ్రీనివాసరావు, గౌసియా, ఫిరోజ్, కొత్తపులి బ్రహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు, చిత్రంలో బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే జగనన్న లక్ష్యం

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: మహిళలు ఆర్థికంగా ఎదగాలని..వారి జీవితాలు ఆనందంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలు ప్రవేశ పెట్టారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక తాలూకా క్లబ్‌లో జగనన్న చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. 45 నుండి 60 ఏళ్లలోపు మహిళలకు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిల చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో 98,848 మందికి రూ.185.34 కోట్లు, నియోజకవర్గంలో 11, 149 మందికి రూ.20.90 కోట్లు, మండలంలో 3202 మందికి లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పాదయాత్రలో మహిళల బాధలు విని వారి కాళ్ల మీద వాళ్లు నిలబడాలని చేయూత పథకం ప్రవేశ పెట్టారన్నారు. ఒక్కో మహిళకు రూ.18,750లు ఖాతాలకు జమ చేశారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు పేదలకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. జగనన్న పేద మహిళల పొట్ట నింపాలని చూస్తుంటే.. చంద్రబాబు తమ పొట్టలు నింపుకోవడం కోసం పేదల పొట్టలు కొట్టేందుకు చూస్తున్నారన్నారు. మళ్లీ జగనన్న సీఎం అయితేనే ఈ పథకాలు అన్నీ కొనసాగుతాయని చెప్పారు. ఎంపీడీఓ హనుమంతరావు, ఎంపీపీ సుధాఅచ్చయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరు బాబూరావు, చెరుకూరి జగన్, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, ఎంపీటీసీ సుబ్బులు, జీసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, సాగర్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మాజీ వైఎస్ సర్పంచ్ కోరే సుబ్బారావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గంజి వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎం కె.వి జయకుమారి పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

అర్ధవీడు (కంభం): ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని అచ్చంపేట, బొల్లుపల్లి, అంకభూపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వృద్ధులు పింఛన్ డబ్బుల కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పడిగాపులు కాసేవారని, నేడు జగన్ పాలనలో ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే వలంటీర్లు ఇంటి వద్దకే పింఛన్ డబ్బులు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగించుకోవడం కోసం జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్ సీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కోరారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, సర్పంచ్‌లు చేగిరెడ్డి పోతిరెడ్డి, వసంతమ్మ, రమణ, వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిప్పంటుకుని 15 గొర్రె పిల్లలు మృతి

ముండ్లమూరు: మండలంలోని బొప్పూడివారి పాలెం గ్రామంలో ప్రమాదవశాత్తూ గొర్రెపిల్లల కొష్టానికి నిప్పంటుకుని 15 గొర్రెపిల్లలు మృతి చెందాయి. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొనికి వెంకటేశ్వర్లు 13 గొర్రె పిల్లలను కొష్టంలో ఉంచి గొర్రెల మందను మేపుకునేందుకు పొలం తోలుకెళ్లాడు. గురువారం మధ్యాహ్నం సమయంలో కొష్టానికి సమీపంలో మరో రైతు గొర్రె పిల్లల కొష్టం కోసం దొడ్డి బాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో పోగుచేసిన చెత్తకు నిప్పు పెట్టాడు. ప్రమాదవశాత్తూ గొర్రె పిల్లలు ఉన్న కొష్టానికి నిప్పు అంటుకుని ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రంగా ఉండటంతో ఆ ప్రాంతంలో నీటి వసతి లేకపోవడంతో మంటలను అదుపుచేయలేక పోయారు. దీంతో 15 గొర్రె పిల్లలు అగ్నికి ఆహుతయ్యాయి. లక్షా ఇరవై వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

### తాటిపర్తి ఆర్థిక సాయం

పెద్దారవీడు: పెద్దపులి దాడిలో ఆవులు మృతి చెందిన యజమానులు మేఘవత్ శ్రీరాములునాయక్‌కు ఆర్థిక సాయం ఎర్రగొండపాలెంలోని తన కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం అందజేశారు. ఇటీవల కాలంలో గుండంచర్ల పంచాయతీ కాటమరాజు తండా గ్రామానికి చెందిన రాములునాయక్ ఆవులు మేత మేసేందుకు నల్లమల అడవికి వెళ్లాయి. ఆవులపై పెద్దపులి దాడి చేయడంతో రెండు మృతి చెందిన విషయం తెల్సిందే. మృతి చెందిన ఆవుల యజమానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపుడి వెంకటరెడ్డి, నాయకులు ఇండ్లా భాస్కరరెడ్డి ఉన్నారు.

# పల్లెల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలి



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

దొనకొండ: పల్లెల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ జెండాను ఎగురవేయాలని ఆ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోరారు. మండలంలోని తెల్లబాడు, ఆరవల్లిపాడు గ్రామాల్లో గురువారం మన ఊరికి మన శివన్న కార్యక్రమాన్ని ఆయా సర్పంచ్‌లు బాపనపల్లి మంగమ్మ శ్రీను, యామిని బాలిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత గ్రామాల్లో మహిళలు వారికి హారతులిచ్చి స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రా ముద్దు బిడ్డ జగన్‌మోహన్ రెడ్డి అని, ఆయన్ను 2024లో మనమంతా కలిసికట్టుగా పని చేసి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని చెప్పారు. పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసేందుకు జగనన్న వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ మన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్ద పీట వేశారని, మహిళలు మరిచి పోకుండా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేయాలన్నారు. తెల్లబాడులో వాటర్ ప్లాంట్, ఆరవల్లిపాడులో రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలు ప్రారంభించారు. ఆరవల్లిపాడు బ్రహ్మంగారి ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, బాపనపల్లి మంగమ్మ శ్రీను, యామిని బాలిరెడ్డి, కన్నెధార వెంకట సుబ్బయ్య, రావి కోటేశ్వరరావు, బాపనపల్లి ఆంజనేయులు, పి.ఆంజనేయులు, వీరపనేని చెన్నయ్య, యామిని వెంకటేశ్వరరెడ్డి, యామిని శ్రీనివాసరెడ్డి, యేరువ రమణారెడ్డి, బత్తుల వెంకట సుబ్బయ్య, గుమ్మా కృష్ణమూర్తి, కాలూరి రమణయ్య, గుంటు పోలయ్య, పాతకోట కోటిరెడ్డి, వెన్నపూస చెంచిరెడ్డి, పత్తికొండ సుబ్బయ్య, పాతకోట బాలకోటిరెడ్డి, మోడి బాలయ్య, నాగరాజు, ఎస్‌పీ శ్రీనివాసులు, నూనె వెంకటరెడ్డి, తమ్మినేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, భీమిని వెంకటేశ్వర్లు, గొంగటి పోలిరెడ్డి, పెసల చిన్న నారాయణరెడ్డి, వై.నాగేశ్వరరావు, తాళ్లూరి నగేష్, రాచగొర్ల బోడయ్య, నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పైడిపోగు రామయ్య, మంచికంతి రామిరెడ్డి, గార్లపాటి యల్లయ్య, పి.మూర్తయ్య పాల్గొన్నారు.

# దివ్యాంగులను అక్కున చేర్చుకున్న జగనన్న



సభలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విభిన్న ప్రతిభావంతులకు అక్కున చేర్చుకున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం దివ్యాంగులకు ఉపకరణల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ కాలంలో 1500 ప్రకారం పింఛన్‌లు పంపిణీ చేసేవారని చెప్పారు. పింఛన్ తీసుకోవటానికి అనేక కష్టాలు పడేవారని, ఒక రోజు తమ పనులు వదులుకొని పింఛన్ కోసం పడిగాపులు కాసేవారని పేర్కొన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ కాలంలో 34 లక్షల మందికి పింఛన్లు ఇస్తుంటే, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంఖ్య పెంచి 64 లక్షల మందికి వలంటీర్ల ద్వారా నేరుగా తమ ఇళ్ల వద్దకే పింఛన్లు అందేవిధంగా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అనంతరం రూ.35 లక్షల విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లు, ఇతర ఉపకరణలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ జిల్లా మేనేజరు జి.అర్చన, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, బి.గురవయ్య, జెడ్పీటీసీలు విజయభాస్కర్, వాగ్యానాయక్, జాన్‌పాల్, త్రిపురాంతకేశ్వర దేవస్థానం చైర్మన్ ఐవీ సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, పి.కృష్ణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, విభిన్న ప్రతిభావంతుల నాయకులు ఎం.శ్యాం, గురువారెడ్డి, జి.రాజయ్య, సర్పంచ్ అరుణాబాయి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మా యల్లేష్ యాదవ్, ఎస్.వెంకటరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి



సునాథ్ మృతదేహం

ముండ్లమూరు: పెద ఉల్లగల్లు-వేముల రహదారిలో జరిగిన ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎల్‌ఎల్‌ఆర్ సునాథ్ (43) మృతి చెందగా మరో ఉపాధ్యాయుడు ఎస్‌వీ సుబ్బారావుకు గాయాలయ్యాయి. రాజగోపాలరెడ్డినగర్‌లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సునాథ్, కమ్మవారిపాలెంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎస్‌వీ సుబ్బారావులు గురువారం అద్దంకి నుంచి ద్విచక్ర వాహనంపై పాఠశాలలకు వచ్చారు. పాఠశాల ముగిశాక సాయంత్రం ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. వేముల రోడ్డులో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనం వెనక కూర్చున్న ఎల్‌ఎల్‌ఆర్ సునాథ్ ఒక్కసారిగా కిందకు దూకాడు. రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న ఎస్‌వీ సుబ్బారావుకు గాయాలు కావడంతో 108లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### కేజీబీవీలో దరఖాస్తులకు ఆహ్వానం

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు కేజీబీవీలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.మారుతీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 3, 8వ తరగతిలో 3, 9వ తరగతిలో 2, ఇంటర్మీడియెట్ బైపీసీ ప్రథమ సంవత్సరం 40 సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు htt pr://a pkf bv.a pc-f-r-r.i n/IZ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### గజ్జలకొండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలతో ఎస్సై నాయక్

మార్కాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గజ్జలకొండ గ్రామంలో గురువారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.



# పశుపోషకులకు మెరుగైన సేవలందించాలి



పశుబీమా పత్రం అందిస్తున్న డాక్టర్ అమరేంద్రకుమార్

తాళ్లూరు (ముండ్లమూరు): పశుసంవర్ధశాఖ ద్వారా అందిస్తున్న సేవలు పశుపోషకులకు తెలియజెసి మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర పశుసంవర్ధశాఖ సంచాలకులు డాక్టర్ అమరేంద్రకుమార్ కోరారు. తూర్పుగంగవరంలోని పశువైద్య కేంద్రంలో గురువారం దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు వీహెచ్‌ఏలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న డాక్టర్ అమరేంద్రకుమార్ మాట్లాడుతూ పశుసంవర్ధశాఖ ద్వారా అందిస్తున్న వ్యాక్సినేషన్, బీమా, గడ్డివిత్తనాల పంపిణీపై పశుపోషకులను అప్రమత్తం చెయ్యాలని కోరారు. జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబిరాణి మాట్లాడుతూ ప్రతి పశుసంవర్ధక శాఖ సిబ్బంది తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచెయ్యాలని, క్షేత్ర స్థాయిలో పశుపోషకులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన పశుపోషకురాలు యత్తపు తిరపతమ్మకు పశు బీమా పథకం సర్టిఫికెట్ అందించారు. ఉప సంచాలకులు డాక్టర్ రమేష్‌బాబు, సహాయ సంచాలకులు డాక్టర్ పురుషోత్తం రాజు, తూర్పుగంగవరం పశువైద్యాధికారి డాక్టర్ ఎం.రాంబాబు పాల్గొన్నారు.

### కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

దొనకొండ: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి 6వ తరగతి, 11వ తరగతిలో ప్రవేశానికి బాలికలు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.మమత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 మంది, ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 మంది, 2వ సంవత్సరంలో 30 మందికి సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఏప్రిల్ 11వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు 85003 29032 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తాటిపర్తి

యర్రగొండపాలెం: స్థానిక కొలుకుల రోడ్డులో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం కోసం కార్యాలయాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఎంపీపీలు కిరణ్‌గౌడ్, గురవయ్య, సుబ్బారెడ్డి, జెడ్పీటీసీలు విజయభాస్కర్, వాగ్యానాయక్, జాన్‌పాల్, పార్టీ మండల అధ్యక్షుడు ఓబులరెడ్డి, పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జబీవుల్లా, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, సర్పంచ్ అరుణాబాయి, పల్లె సరళ, ఎస్.వెంకటరెడ్డి, ఆళ్ల ఆంజనేయరెడ్డి, బి.బాలచెన్నయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, త్రిపురాంతకేశ్వర దేవస్థానం ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, ఆయా మండలాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.